# నిర్గమ కాండము 4వఅధ్యాయము

## మోషేకు అద్భుతములు చేసే శక్తి

1 అందుకు మోషే – చిత్తగించుము; వారు నన్ను నమ్మరు నా మాట వినరు – యెహోవా నీకు ప్రత్యక్షము కాలేదందురు అని ఉత్తరమియ్యగా 2 యెహోవా – నీ చేతిలోనిది ఏమిటి అని అతని నడిగెను. అందుకతడు – కఱ్ఱ అనెను. 3 అప్పుడాయన – నేలను దాని పడవేయుమనెను. అతడు దాని నేల పడవేయగానే అది పామాయెను. 4 అప్పుడు యెహోవా – నీ చెయ్యి చాపి దాని తోక పట్టుకొనుమనగా, అతడు తన చెయ్యి చాపి దాని పట్టు కొనగానే అది అతని చేతిలో కఱ్ఱ ఆయెను. 5 ఆయన దానిచేత వారు తమ పితరుల దేవుడైన యెహోవా, అనగా అబ్రాహాము దేవుడు ఇస్సాకు దేవుడు యాకోబు దేవుడు నీకు ప్రత్యక్షమాయెనని నమ్ముదురనెను. 6 మరియు యెహోవా – నీ చెయ్యి నీ రొమ్మున ఉంచుకొను మనగా, అతడు తన చెయ్యి రొమ్మున ఉంచుకొని దాని వెలుపలికి తీసినప్పుడు ఆ చెయ్యి కుష్ఠముగలదై హిమమువలె తెల్లగా ఆయెను. 7 తరువాత ఆయన – నీచెయ్యి మరల నీ రొమ్మున ఉంచుకొనుమనగా, అతడు తన చెయ్యి మరల తన రొమ్మున ఉంచుకొని తన రొమ్మునుండి వెలుపలికి తీసినప్పుడుఅది అతని మిగిలిన శరీరమువలె ఆయెను. 8మరియు ఆయన వారు నిన్ను నమ్మక, మొదటి సూచననుబట్టి వినకపోయిన యెడల రెండవదానిబట్టి విందురు. 9 వారు ఈ రెండు సూచలనుబట్టి నమ్మక వినకపోయిన యెడల నీవు కొంచెము ఏటి నీళ్లు తీసి యెండిన నేలమీద పోయవలెను. అప్పుడు నీవు ఏటిలో నుండి తీసిన నీళ్లు పొడినేలమీద రక్తమగుననెను.

**Exodus 4 ;*God gives Moses power to work miracles.*** 4:1 And Moses answered and said, But, behold, they will not believe me, nor hearken unto my voice: for they will say, The LORD hath not appeared unto thee. 4:2 And the LORD said unto him, What *is* that in thine hand? And he said, A rod. 4:3 And he said, Cast it on the ground. And he cast it on the ground, and it became a serpent; and Moses fled from before it. 4:4 And the LORD said unto Moses, Put forth thine hand, and take it by the tail. And he put forth his hand, and caught it, and it became a rod in his hand: 4:5 That they may believe that the LORD God of their fathers, the God of Abraham, the God of Isaac, and the God of Jacob, hath appeared unto thee. 4:6 And the LORD said furthermore unto him, Put now thine hand into thy bosom. And he put his hand into his bosom: and when he took it out, behold, his hand *was* leprous as snow. 4:7 And he said, Put thine hand into thy bosom again. And he put his hand into his bosom again; and plucked it out of his bosom, and, behold, it was turned again as his *other* flesh. 4:8 And it shall come to pass, if they will not believe thee, neither hearken to the voice of the first sign, that they will believe the voice of the latter sign. 4:9 And it shall come to pass, if they will not believe also these two signs, neither hearken unto thy voice, that thou shalt take of the water of the river, and pour *it* upon the dry *land:* and the water which thou takest out of the river shall become blood upon the dry *land.*

## మోషే అయిష్టత

10 అప్పుడు మోషే – ప్రభువా, ఇంతకు మునుపైనను, నీవు నీ దాసునితో మాటలాడినప్పటినుండియైనను, నేను మాట నేర్పరిని కాను, నేను నోటి మాంద్యము నాలుక మాంద్యము గలవాడునని యెహోవాతో చెప్పగా 11 యెహోవా – మానవునకు నోరిచ్చినవాడు ఎవడు? మూగవానినేగాని చెవిటివానినేగాని దృష్టిగలవానినేగాని గ్రుడ్డివానినేగాని పుట్టించినవాడెవడు? యెహోవానైన నేనే గదా. 12 కాబట్టి వెళ్లుము, నేను నీ నోటికి తోడైయుండి, నీవు ఏమి పలుకవలసినది నీకు బోధించెదని అతనితో చెప్పెను. 13 అందుకతడు – అయ్యో ప్రభువా, నీవు పంప తలంచినవానిచేత పంపుమనగా 14 ఆయన మోషే మీద కోపపడి – లేవీయుడగు నీ అన్నయైన అహరోను లేడా? అతడు బాగుగా మాటలాడగలడని నేనెరుగుదును, ఇదిగో అతడు నిన్ను ఎదుర్కొనవచ్చుచున్నాడు, అతడు నిన్ను చూచి తన హృదయమందు సంతోషించును, 15 నీవు అతనితో మాటలాడి అతని నోటికి మాటలు అందించ వలెను, నేను నీ నోటికి అతని నోటికి తోడైయుండి, మీరు చేయవలసిన దానిని మీకు బోధించెదను. 16 అతడే నీకు బదులు జనులతో మాటలాడును, అతడే నీకు నోరుగానుండిను, నీవు అతనికి దేవుడవుగా ఉందువు. 17 ఈ కఱ్ఱను చేతపట్టు కొనిదానితో ఆ సూచక క్రియలు చేయవలెనని చెప్పెను.

***Moses is loth to be sent, Aaron is to assist him.*** 4:10 And Moses said unto the LORD, O my Lord, I *am* not eloquent, neither heretofore, nor since thou hast spoken unto thy servant: but I *am* slow of speech, and of a slow tongue. 4:11 And the LORD said unto him, Who hath made man's mouth? or who maketh the dumb, or deaf, or the seeing, or the blind? have not I the LORD? 4:12 Now therefore go, and I will be with thy mouth, and teach thee what thou shalt say. 4:13 And he said, O my Lord, send, I pray thee, by the hand *of him whom* thou wilt send. 4:14 And the anger of the LORD was kindled against Moses, and he said, *Is* not Aaron the Levite thy brother? I know that he can speak well. And also, behold, he cometh forth to meet thee: and when he seeth thee, he will be glad in his heart. 4:15 And thou shalt speak unto him, and put words in his mouth: and I will be with thy mouth, and with his mouth, and will teach you what ye shall do. 4:16 And he shall be thy spokesman unto the people: and he shall be, *even* he shall be to thee instead of a mouth, and thou shalt be to him instead of God. 4:17 And thou shalt take this rod in thine hand, wherewith thou shalt do signs.

## ఫరోకు హెచ్చరిక

18 అటు తరువాత మోషే బయలుదేరి తన మామమైన యిత్రోయొద్దకు తిరిగి వెళ్లి – సెలవైనయెడల నేను ఐగుప్తులోనున్న
నా బంధువుల యొద్దకు మరల పోయి వారింక సజీవులై యున్నారేమో చూచెదనని అతనితో చెప్పగా యిత్రో – క్షేమముగా వెళ్లుమని
మోషేతో అనెను. 19 అంతట యెహోవా – నీ ప్రాణమును వెదకిన మనుష్యులందరు చనిపోయిరి. గనుక ఐగుప్తునకు తిరిగి వెళ్లుమని
మిద్యానులో మోషేతో చెప్పగా, 20 మోషే తన భార్యను తన కుమారులను తీసికొని గాడిదమీద నెక్కించుకొని ఐగుప్తుకు తిరిగి వెళ్లెను.
మోషే దేవుని కఱ్ఱను తన చేత పట్టుకొని పోయెను. 21 అప్పుడు యెహోవా మోషేతో ఇట్లనెను – నీవు ఐగుప్తునందు తిరిగి చేరిన
తరువాత, చేయుటకు నేను నీకిచ్చిన మహత్కార్యములన్నియు ఫరో యెదుట చేయవలెను సుమీ. అయితే నేను అతని హృదయమును
కఠినపరచెదను, అతడు ఈ జనులను పోనియ్యడు. 22 అప్పుడు నీవు ఫరోతో – ఇశ్రా యేలు నా కుమారుడు, నా జ్యేష్ఠ పుత్రుడు;
23 నన్ను సేవించునట్లు నా కుమారుని పోనిమ్మని నీకు ఆజ్ఞాపించుచున్నాను; వాని పంపనొల్లనియెడల ఇదిగో నేను నీ కుమారుని,
నీ జ్యేష్ఠపుత్రుని చంపెదనని యెహోవా సెలవిచ్చుచున్నాడని అతనితో చెప్పుమనెను. 24 అతడు పోవు మార్గమున సత్రములో యెహోవా
అతనిని ఎదుర్కొని అతని చంపచూడగా 25 సిప్పోరా వాడిగల రాయి తీసికొని తన కుమారునికి సున్నతిచేసి అతని పాదముల యొద్ద
అది పడవేసి – నిజముగా నీవు నాకు రక్తసంబంధమైన పెనిమిటి వైతివనెను; అంతట ఆయన అతనిని విడిచెను. 26 అప్పుడు ఆమె –
ఈ సున్నతినిబట్టి నీవు నాకు రక్తసంబంధమైన పెనిమిటివైతివనెను. 27మరియు యెహోవా – మోషేను ఎదుర్కొనుటకు అరణ్యములోనికి
వెళ్లుమని అహరోనుతో చెప్పగా అతడు వెళ్లి దేవుని పర్వతమందు అతని కలిసికొని అతని ముద్దు పెట్టుకొనెను. 28అప్పుడు మోషే తన్ను
పంపిన యెహోవా పలుకుమన్న మాటలన్నిటిని,ఆయన చేయనాజ్ఞాపించిన సూచక క్రియలన్నిటిని అహరోనుకు తెలిపెను. 29 తరువాత
మోషే అహరోనులు వెళ్లి ఇశ్రాయేలీయుల పెద్దలనందరిని పోగుచేసి, 30 యెహోవా మోషేతో చెప్పిన మాటలన్నియు అహరోను
వివరించి, జనులయెదుట ఆ సూచకక్రియలను చేయగా జనులు నమ్మిరి. 31 మరియు – యెహోవా ఇశ్రాయేలీయులను చూడవచ్చి
తమ బాధను కనిపెట్టెనను మాట జనులు విని తలవంచుకొని నమస్కారము చేసిరి.

***Moses leaves Midian, God's message to Pharaoh.*** 4:18 And Moses went and returned to Jethro his father in law, and said unto him, Let me go, I pray thee, and return unto my brethren which *are* in Egypt, and see whether they be yet alive. And Jethro said to Moses, Go in peace. 4:19 And the LORD said unto Moses in Midian, Go, return into Egypt: for all the men are dead which sought thy life. 4:20 And Moses took his wife and his sons, and set them upon an ass, and he returned to the land of Egypt: and Moses took the rod of God in his hand. 4:21 And the LORD said unto Moses, When thou goest to return into Egypt, see that thou do all those wonders before Pharaoh, which I have put in thine hand: but I will harden his heart, that he shall not let the people go. 4:22 And thou shalt say unto Pharaoh, Thus saith the LORD, Israel *is* my son, *even* my firstborn: 4:23 And I say unto thee, Let my son go, that he may serve me: and if thou refuse to let him go, behold, I will slay thy son, *even* thy firstborn. 4:24 And it came to pass by the way in the inn, that the LORD met him, and sought to kill him. 4:25 Then Zipporah took a sharp stone, and cut off the foreskin of her son, and cast *it* at his feet, and said, Surely a bloody husband *art* thou to me. 4:26 So he let him go: then she said, A bloody husband *thou art,* because of the circumcision. 4:27 And the LORD said to Aaron, Go into the wilderness to meet Moses. And he went, and met him in the mount of God, and kissed him. 4:28 And Moses told Aaron all the words of the LORD who had sent him, and all the signs which he had commanded him. 4:29 And Moses and Aaron went and gathered together all the elders of the children of Israel: 4:30 And Aaron spake all the words which the LORD had spoken unto Moses, and did the signs in the sight of the people. 4:31 And the people believed: and when they heard that the LORD had visited the children of Israel, and that he had looked upon their affliction, then they bowed their heads and worshipped.